## నేడు మహాత్మా బసవేశ్వర జయంతి-ఘనంగా వేడుకలు నిర్వహించాలి:సిఎస్ డా.సమీర్ శర్మ

అమరావతి,2 మే:ఈనెల 3వ తేది మంగళవారం అక్షయ తృతీయ సందర్భంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ తెలియజేశారు.కావున రాష్ట్ర యువజన సంక్షేమం,పర్యాటక, సాంస్కృతిక శాఖలతో పాటు అన్ని జిల్లాల్లోను జిల్లా కలక్టర్లు 3వ తేదీన బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ ఈమేరకు ఆదేశాలు జారీ చేశారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)